# ఏప్రిల్ 1 అక్కమహాదేవి జయంతి



శ్రీశైలం,శివసూర్య, మార్చి 31:శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులలో ఒకరైన అక్కమహాదేవి వారి జయంత్యోత్సవం చైత్రపౌర్ణమి సందర్భంగా (01.04.2026)నేడు ఉదయం గం.9.00 నుండి సంప్రదాయబద్ధంగా నిర్వహించ బడుతుంది. ఈ జయంత్యోత్సవము నందు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవివారికి అభిషేకం, విశేషార్చనలు జరిపించబడుతాయి. కాగా 12వ శతాబ్దంలో కన్నడ ప్రాంతాన శివశరణులుగా ప్రసిద్ధి పొందిన మహాభక్తులలో అక్కమహాదేవి ఒకరు. వీరవిరాగిణిగా పేరొందిన అక్కమహాదేవి శ్రీశైలమల్లికార్జునస్వామివారిని తమ జీవిత భాగస్వామిగా భావించి తరించింది.శ్రీశైల మల్లికార్జునుడిపై ఎన్నో వచనాలను చెప్పిన అక్కమహాదేవి సంస్కృత,కన్నడ భాషలలో ఎంతో ప్రవీణురాలని చెప్పబడుతోంది. కన్నడ వచన సారస్వతంలో ఈమెను విశిష్ట వచనా రచయిత్రిగా సాహితీవేత్తలు పేర్కొంటారు. ఇప్పటికీ అక్కమహాదేవి వచనాలు శివశరణాలనే పేరుతో ఎంతో ప్రచారంలో ఉన్నాయి. ఈ వచనాలలో మధుర భక్తే కాకుండా జ్ఞాన, వైరాగ్యాలకు సంబంధించిన ఎన్నో అంశాలు కనిపిస్తాయి. శ్రీశైల మల్లికార్జునునిలో ఐక్యం కావాలనే చిరకాల వాంఛ గల అక్కమహాదేవి తన జీవితపు చివరి రోజులను శ్రీశైలంలోనే గడిపింది. ప్రస్తుతం అక్కమహాదేవి గుహలుగా పిలువబడుతున్న ఇక్కడి గుహలలో కొంత కాలం తపస్సు చేసిన ఈ సాధకురాలు ఇక్కడి కదలీవనంలో మరికొంత కాలం తపస్సు చేసి, ఈ కదలీవనంలోనే సిద్ధి పొందిందని చెప్పబడుతోంది.



క్కమహాదేవిజయంతిని పురస్కరించుకుని (01.04.2026)నేడు సాయంకాలం నిత్యకళారాధన వేదికపై అక్కమహాదేవి జీవిత విశేషాలపై ప్రవచన కార్యక్రమము ఏర్పాటు చేయబడింది

## అంబేడ్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయండి'



మంత్రాలయం,శివసూర్య, మర్చి 31:వచ్చే నెల 14న మంత్రాలయం నియోజకవర్గంలో నిర్వహించనున్న 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య పిలుపునిచ్చారు. మంత్రాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జెండా అజెండా రాజకీయ వర్గాలు పక్కనపెట్టి ఒకే తాటిగా ఒకే వేదికపై జయంతి వేడుకలు నిర్వహించాలని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సాహ కమిటీని ఎన్నుకున్నారు.

# శ్రీ మఠం హుండీ లెక్కింపు



మంత్రాలయం,శివసూర్య,మర్చి 31:మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంగళవారం హుండీ లెక్కింపు చేపట్టారు. మార్చి 10 నుండి 30వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.2,48,28,737 ఆదాయం వచ్చిందని మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. వీటితో పాటు భక్తులు 14 గ్రాముల బంగారం, 2163 గ్రాముల వెండిని సమర్పించినట్లు వెల్లడించారు. ఈ మొత్తాన్ని బ్యాంకులలో జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు

## సప్తాహ భాగవత గ్రంథాల పంపిణీ చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య మార్చి 31: జోగులాంబ గద్వాల జిల్లా ఐజా మండలం దేవబండ గ్రామంలో సప్తాహ భాగవత పురాణ గ్రంథ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. సప్తాహ భాగవత కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో అందరూ విని తరించాలని సప్తాహ భాగవతం వినిన అనంతరం మోక్షాన్ని పొందిన పరీక్షణ్మహారాజు కాలంలో ఋషి యొక్క శాపంతో తక్షక కాటుతో మరణించాలని శపించడం వల్ల ఏడు రోజుల్లో మోక్షాన్ని పొందాలంటే ఎలాంటి గ్రంథాలను పఠించాలి అని చర్చించిన అనంతరం పుణ్యపురుషులందరూ కూడా సప్తాహ భాగవత కార్యక్రమాన్ని నిర్వహించి పాండవుల పరంపర రాజు పరీక్షణ్ మహారాజు గారికి వినిపించి మోక్ష ప్రాప్తిని కలిగించిన సుఖ మహర్షి ద్వారా విని తరించినటువంటి ఎన్నో పురాణ రాజుల చరిత్రలో మనకు ఉన్నాయని అందుకే తప్పకుండా ప్రతి మనిషి సప్తాహ భాగవత కార్యక్రమాన్ని ప్రతి గ్రామశీలో నిర్వహించుకుని సనాతన ధర్మ పరి రక్షణతో పాటు మన సాంప్రదాయాల యొక్క ధర్మదారులను విషయాన్ని వెతుక్కుని భాగవత కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్గ్ ప్రముక్ చక్రవర్తి చార్యులు దేవబండ గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి ప్రఖండ సుధాకర్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు దేవ బండ గ్రామ ప్రజలు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## దేవబండలో రామోత్సవాల సంబరాలు జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు



అలంపూర్, శివసూర్య మార్చి 31: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మండలం దేవబండ గ్రామంలో రామోత్సవాల సంబరాలు వాటి ప్రాముఖ్యత గత నెల నుంచి ఏప్రిల్ రెండు వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా దేవ బండలో నిర్వహించిన రామోత్సవాల్లో జిల్లా అర్చక సంఘం విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్గ్ ప్రముక్ తుపత్రాల చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ త్రేతాయుగంలో వెలసిన శ్రీరామచంద్రమూర్తిని మనం ఆరాధిస్తున్నామంటే ధర్మానికి నిలువెత్తు రూపం సత్యానికి సన్మార్గానికి రామ నామమే ప్రధానమని మనమందరు కూడా గొప్పగా చెప్పుకొని విధానాన్ని అవలంబించిన శ్రీరామచంద్రమూర్తి యొక్క గుణగణాలను మనమందరం పునః పరిశీలించుకుని రామాయణ మహా భారత భాగవత కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించుకుని తప్పకుండా సనాతన ధర్మ పరిరక్షకులుగ మారి ప్రజలంతా ధర్మ పారాయణులుగా ఉండాలంటే రామాయణ భాగవత భగవద్గీత పురాణాలను తప్పకుండా చదివి చర్చించుకుని ఆలయాలను ఆలయ పూజారులను సంరక్షించుకొని సనాతన ధర్మం గురించి గత చరిత్రలను ఆధారం చేసుకుని కంకణబద్ధులై సనాతన ధర్మ పరిరక్షకులై పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు రామోత్సవ సత్సంగ సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిన అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి ప్రకండ సుధాకర్ జిల్లా ఆచార్య సంపర్గ్ ప్రముఖ చక్రవర్తి చార్యులు గ్రామ ప్రజలు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా అష్టాక్షరి మంత్ర పఠనం నిర్వహించిన జిల్లా అర్చక సంఘం



జోగులాంబ, శివసూర్య మార్చి 31: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం లో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించిన దూప దీప నైవేద్య జిల్లా అర్చక సంఘం శ్రీ గురు ఓంకార పీఠం సభ్యులు విశ్వహిందూ పరిషత్ జిల్లా ఆచార్య సంపర్గ ప్రముఖ చక్రవర్తి చార్యులు ఈ కార్యక్రమంలో దేవ బండ గ్రామ ప్రజలు భక్తాదులు వికాస తరంగిణి అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి సుధాకర్ ఆచార్య చక్రవర్తి చార్యులు ప్రజలు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు హనుమాన్ చాలీసా అనంతరం సత్సంగత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులందరకి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరూ శాంతి మంత్రాలను పఠించి వారి వారి గమ్యస్థానాలు చేరుకున్నారు. దేవ బండ గ్రామ ప్రజల తరపున ప్రజలందరూ ప్రత్యేకంగా బియ్యం పై శ్రీరామ నామం వ్రాసిన చక్రవర్తి చార్యులకు ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు అందుబాటు ధరలకే విగ్రహాలకు వస్త్రాలు పూజా సామాగ్రి



జోగులాంబ, శివసూర్య మార్చి 31: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో నరసింహ కాలనీ యందు లక్ష్మీ నరసింహ స్వామి నర్సప్ప కట్ట దగ్గర ఉన్న ఆలయం పక్కన పూజా సామాగ్రి ప్రతిష్ట హోమ పూజ ద్రవ్యాలు విగ్రహాలకు సంబంధించిన వస్త్రాలు పంచలు సాలువాలు అతి తక్కువ ధరలకే భక్తులకు నాణ్యమైన ధరలకే లభిస్తాయని ఈ అవకాశాన్ని అర్చక పురోహితులు వివిధ గ్రామాల భక్తాదులు ప్రజలు లక్ష్మీ నరసింహ స్వామి పూజ సామాగ్రి యజమానులు పద్మావతి వీరేశ్ ఆచార్యులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## మహావీర జయంతి పురస్కరించుకొని శ్రీరంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు

అలంపూర్, శివసూర్య జనవరి 31: అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల



గ్రామంలో శ్రీరంగనాథ స్వామికి చైత్రమాసం మహావీర జయంతి సందర్భం పురస్కరించుకొని పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో శ్రీరామఅష్టోత్తరాలు శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన తో భక్తి కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తుల యొక్కశక్తిని అనుసరించి స్వామివారికి భక్తుల యొక్క మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు



ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ఓంకార పీఠం సభ్యులు వికాస తరంగిణి సభ్యులు వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్న గౌడ్ రఘు శంకర్ పాండు అమర్ చిన్నఆంజనేయులు వీరేష్ గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గోపుర కలశం ముఖద్వారం ప్రతిష్టాపనపూజలు ప్రారంభం





నందవరం,శివసూర్య,మర్చి 31:నందవరం మండల కేంద్రం లో శ్రీ శ్రీ మాత బంగారమ్మ దేవి నూతన గోపుర కలశం ప్రతిష్టాపన, శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూజా కార్యక్రమంలో జరగాలని వేదామూర్తులు నిర్ణయించారు. అదేవిధంగా 31 తేదీ మంగళవారం రోజున ఉదయం 6:45 నిమిషాలకు నూతన కలశం నది గంగాజలం గ్రామ పూర్వ వీధుల నుండి భాజభజంత్రీలతో, కలశములతో ఊరేగింపు ద్వారా శ్రీశ్రీ శ్రీ మాత బంగారమ్మ దేవి, దేవాలయమునకు చేరను తదనంతరం గోపూజ గణపతి పూజ శ్రీ



వాస్తు పూజ, శ్రీ అఘోర హోమం కార్యక్రమం జరుగును. సాయంత్రం 5:5 నిమిషాలకు శ్రీ గణపతి పూజ శ్రీ ఉమామహేశ్వర కలశ పూజ, శ్రీ మృత్యుంజయ శ్రీ అష్ట దిక్పాలిక కలశపూజ, హోమం తీర్థ ప్రసాదములు రాత్రి భజనలు జరుగును, ఒకటో తేదీ బుధవారంన ఉదయం 7:25 నిమిషాలకు నవగ్రహ కలశ పూజ, నక్షత్రం మండలి హోమము, తీర్థ ప్రసాద కార్యక్రమం జరుగును, సాయంత్రం 5 గంటల 15 నిమిషాలకు నూతన గోపురం శుద్దికరణ, శ్రీ పంచ పాత్రికేయుల పూజ, హోమం తీర్థ ప్రసాదం రాత్రి భజనలు జరుగును 2 తేదీ గురువారం రోజున తెల్లవారుజామున 5:5 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ మాతా బంగారమ్మ దేవి శిలా విగ్రహమునకు అభిషేకం గ 7-5 నిమిషాల నుండి 8 -5నిమిషాల వరకు ద్వారా ప్రవేశం, శ్రీ గోపురం కలశ ప్రతిష్టగ 10:5 నిమిషాలకు శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహమునకు పూజా కార్యక్రమం అనంతరం పూర్ణహుతి కార్యక్రమం తీర్థ ప్రసాదములు వినియోగం జరుగును అదేవిధంగా మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం జరుగును, బ్రహ్మశ్రీ కోటేకల్ మఠం పరమేశ్వర స్వామి చే ఆచార్యత్వమును నిర్వహించబడుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ మాతా బంగారమ్మ దేవి దేవాలయం భక్త బృందము తదితరులు పాల్గొన్నారు.

